క్లుప్తంగా

పింఛన్ అందజేత


పింఛన్ అందిస్తున్న వలంటీర్

టి.నరసాపురం : బొర్రంపాలెంకు చెందిన పింఛన్ దారుడు మొరవనేని గోపాలరావుకు స్థానిక వలంటీర్ మంగళవారం విజయవాడ వెళ్లి పింఛన్‌ను అందజేశారు. బొర్రంపాలెంకు చెందిన గోపాలరావు గత వారం రోజుల క్రితం ఓ ప్రమాదంలో గాయపడి విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో గ్రామానికి చెందిన వలంటీర్ రాయల రమేష్‌బాబు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల సూచనతో విజయవాడ ఆసుపత్రికి వెళ్లి మంగళవారం ఫించన్ అందజేశారు.

నేడు ఎమ్మెల్యే ఎలీజా పర్యటన

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు తెలిపారు. ఉదయం 9 గంటలకు పట్టిన్నపాలెం, 10 గంటలకు శ్రీనివాసపురంలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. 11 గంటలకు గురవాయిగూడెంలో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభిస్తారని తెలిపారు.

ఎమ్మెల్యే ఎలీజా పరామర్శ

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని నాగులగూడెంకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గోలి సీతారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పరామర్శించారు. సీతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్‌సీపీ నాయకులు గంజి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం

పోలవరం రూరల్ : పోలవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద దివ్యాంగుల ఉపకరణాలు, సహాయ పరికరాలకు సంబంధించిన ఎంపిక శిబిరం బుధవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.శ్రీను తెలిపారు. పోలవరం మండలంలో ఉన్న దివ్యాంగులు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదరన్ సర్టిఫికెట్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలతో వచ్చిన వారికి కావాల్సిన ఉపకరణాలు, సహాయ పరికరాల కోసం రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

పిల్లలపై శ్రద్ధ వహించాలి

కామవరపుకోట : అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మంగళవారం తడికలపూడి అంబేద్కర్ కాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు పిల్లలకు అందించే ఆహారం మెనూ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజని శ్రీనివాస్, ఎంపీటీసీలు కొప్పర్తి లక్ష్మి, గంగుల కడియాలు, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

జంగారెడ్డిగూడెం రూరల్ : కేసులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చట్టపరంగా పరిష్కరించేలా పోలీస్ అధికారులు పనిచేయాలని జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడు అన్నారు. మండలంలోని లక్కవరం పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్సై దుర్గా మహేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బందికి డీఎస్పీ పలు సూచనలు చేశారు. స్టేషన్‌కి వచ్చే ప్రజలతో స్టేషన్ సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలన్నారు. జూద క్రీడలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

నాటు సారా పట్టివేత

జంగారెడ్డిగూడెం : నాటు సారా విక్రయాలపై వచ్చిన సమాచారం మేరకు పంగిడిగూడెంలో మంగళవారం దాడులు నిర్వహించినట్లు ఏఎస్సై ఎం.గంగాధరరావు తెలిపారు. ఈ దాడుల్లో దొమ్మేటి రమణ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న 7 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతోనే డెంగీ నివారణ

చింతలపూడి : డెంగీ వ్యాధి నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమని జిల్లా మలేరియా అధికారి పీఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. జూలై 1 తేదీ నుంచి 31 వరకు నిర్వహించే మలేరియా మాసోత్సవం పురస్కరించుకుని చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాకాలంలో ఇంటి లోపల, ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు యాంటి లార్వా, ఫాగింగ్, స్ప్రేయింగ్ లు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపాల్ యం.సురేష్ బాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.వెంకటేశ్వర రావు, హెచ్‌వీ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు సత్వర సేవలు


జంగారెడ్డిగూడెం : లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, చిత్రంలో చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి తదితరులు


ద్వారకాతిరుమల : ఐఎస్.రాఘవాపురంలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


బుట్టాయగూడెం : లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు


చింతలపూడి : చింతంపల్లి సచివాలయం వద్ద లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత


కొయ్యలగూడెం : వేదాంతపురం సచివాలయం వద్ద అర్హులకు ధ్రువీకరణ పత్రాల అందజేత


కుక్కునూరు : మారేడుబాకలో సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం


టి.నరసాపురం : బందంచర్లలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందిస్తున్నామని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని ఐఎస్.రాఘవాపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే తలారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అయిన చంద్రబాబు మాటలను నమ్మొద్దని ఎమ్మెల్యే కోరారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగనన్నకే పట్టం కట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, స్థానిక సర్పంచ్ దాకారపు బంగారమ్మ, ఐఎస్.జగన్నాధపురం సర్పంచ్ ఏసుబాబు, బొండాడ వెంకన్నబాబు, దిర్శిపాం అన్నవరం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ గంగరాజు, పసుపులేటి సాయిబాబు, మటపర్తి పుల్లయ్య తదితరులున్నారు.

అందరికీ పథకాలు అందించడమే లక్ష్యం

జంగారెడ్డిగూడెం : జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల విషయంలో అర్హులైన ఏ ఒక్కరూ మిగలకూడదనే ఉద్దేశ్యంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. మంగళవారం 1వ సచివాలయం పరిధిలో స్థానిక బుట్టాయగూడెం రోడ్‌లో చంద్ర కళ్యాణ మండపంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వమే ఇంటికి వచ్చి ప్రజలకు ఏమైనా కావాలా అని అడిగి తెలుసుకుని పథకాలు, సేవలు అందించడం విశేషం అన్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇటువంటి పరిపాలన లేదని, ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే ఇది సాధ్యమైందని, మనమంతా గర్వించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ వారు ఏమిచేస్తారో చెప్పరు, కాని ప్రభుత్వంపై విమర్శలు చేస్తారన్నారు. మీకు మేలు జరిగిందంటేనే నాకు ఓటు వేయండి అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారని, అటువంటి దమ్ము ధైర్యం ఎవరికైనా ఉందా అని ప్రశ్నించారు. సుపరిపాలనలో ఇది ఆరంభం మాత్రమే అని ముందు , ముందు ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ జగనన్న ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో 1వ సచివాలయ పరిధిలో 411 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్ కంచర్ల వాసవీరత్నం , స్థానిక కౌన్సిలర్ ముప్పన రమణ, పెసరగంటి గంగ, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్, పట్టణ సచివాలయ కన్వీనర్ చనమాల శ్రీనివాస్, బత్తిన చిన్న, గెద్దాడ శ్రీను, పెసరగంటి త్రిమూర్తులు, కౌన్సిలర్‌లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లింగపాలెం : ఆశన్నగూడెంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పానుగంటి పద్మజ, వైస్ ఎంపీపీలు మట్టా సురేష్,కర్లపూడి జాన్సీ, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైఎస్సార్ సీపీ నేత ముసునూరి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరెక్ట్ కుప్పాల రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష

చింతలపూడి : ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. మండలంలోని చింతంపల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఊపందుకున్నాయని అన్నారు. ఏఒక్క పనికీ మండల కార్యాలయాలకు వెళ్లకుండా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని అన్నారు. తహసీల్దార్ కృష్ణ జ్యోతి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఒకే రోజు 224 మంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తాంద్ర రామకృష్ణారావు, సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పథకాలు ఏదైనా పరిష్కారమే పరమావధి

కొయ్యలగూడెం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అన్నీ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికే అని పోలవరం నియోజకవర్గ సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు వేదాంతపురం సర్పంచ్ గేలం త్రివిక్రమ సోమరాజు పేర్కొన్నారు. మంగళవారం వేదాంతపురం గ్రామ సచివాలయం వద్ద ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తహసీల్దార్ పాసం నాగమణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులతో కలసి దరఖాస్తు చేసుకున్న అర్హులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

తాడిచెర్లలో జగనన్న సురక్ష

కామవరపుకోట : మండలంలో తాడిచర్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వివిధ కుల ధ్రువీకరణ పత్రాల కోసం 230 మంది దరఖాస్తు చేసుకోగా మంగళవారం 180 మందికి అందజేసినట్లు డీఎల్‌డీఓ ఎం.రాజు తెలిపారు. కార్యక్రమంలో మండల సచివాలయల కన్వీనర్ పండు ప్రసన్న, కామవరపుకోట సర్పంచ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, ఇమ్మడి రాంబాబు, సచివాలయాల కన్వీనర్లు కొప్పుల పండు, గుడలి పాప, అధికారులు పాల్గొన్నారు

జగనన్న సురక్షతో అర్హులకు మేలు

వేలేరుపాడు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల ప్రతి కుటుంబానికి మేలు జరుగుతోందని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఝాన్సీలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం వేలేరుపాడు మండలంలో మారుమూల గ్రామమైన కొయిదా గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. 640 మందికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, కొయిదా, తాట్కూరుగొమ్ము, సర్పంచ్‌లు వల్లా కాంత, కట్టి ఉదయ్‌కిరణ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, కామినేని వెంకటేశ్వరావు, చింతపల్లి వీరబ్రహ్మం, అధికారులు పాల్గొన్నారు.

మారేడుబాకలో జగనన్న సురక్ష

కుక్కునూరు : మండలంలోని మారేడుబాక గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 410 కులధ్రువీకరణ పత్రాలు, 300 ఆదాయ సర్టిఫికెట్లు, 1 ఎఫ్ఎంసీ సర్టిఫికేట్‌లను అందించారు. అంతేకాక 67 మందికి ఆధార్ అప్‌డేషన్లు, 2 రేషన్ కార్డ్ మార్పులు చేశారు. కాగా గోదావరి వరద కారణంగా ఇళ్లు నష్టపోయిన వారికి పరిహారం అందని విషయమై బాధితులు పెద్దెత్తున దరఖాస్తులు అందజేశారు. దీంతో ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్ మునిగిన ఇళ్లను వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, సచివాలయ కన్వీనర్లు బట్టు వీరబాబు, రాయి సత్యనారాయణ, రాయి రవి, గంజి రాజేష్, మెడబలిమి ప్రవీణ్, తహసీల్దార్ ప్రమద్వర, ఎంపీడీఓ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బందంచర్లలో జగనన్న సురక్ష

టి.నరసాపురం : రైతుల సాగులో ఉన్న భూములకు త్వరలోనే పట్టాలిచ్చి ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేస్తామని తహసీల్దార్ జేవీ సుబ్బారావు అన్నారు. బందంచర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో బందంచర్ల గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 181లో 300 ఎకరాల్లో రైతులు గత కొన్నేళ్లుగా సాగులో ఉన్న వారికి పట్టాలు, ఆన్‌లైన్ రికార్డులు లేవని, వాటిని ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు, సహకార సంఘం చైర్మన్ వాసిరెడ్డి మధు జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులను కోరారు. దానికి స్పందించిన తహసీల్దార్ సంబంధిత ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తామని, నెల రోజుల్లో ఆర్డీవోకు ప్రతిపాదనలు పంపుతామని వివరించారు. ఇప్పటికే రికార్డులు సక్రమంగా ఉన్న 20మంది రైతులకు సంబంధించిన భూముల వివరాలను నెల రోజుల్లోపు ఆన్‌లైన్ చేస్తామని వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో 400 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శ్రీనురాజు, సర్పంచ్ గుండె వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి సూర్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో మంగాకుమారి, పొదిల రామారావు, రాయపాటి హరికిషోర్, మోర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు రక్ష

బుట్టాయగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టాయగూడెం సచివాలయ పరిధిలో సుమారు 419 సర్టిఫికెట్లను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, కొవ్వాసి నారాయణ, ఎంపీటీసీలు కరాటం ఫణీంద్రకుమార్, గాలి దుర్గారావు, ఎస్ఆర్ పాలెం సర్పంచ్ పొడియం లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ఆశాజ్యోతి వంగవీటి


కొయ్యలగూడెం : దిప్పకాయలపాడులో రంగా జయంతి నిర్వహిస్తున్న దృశ్యం


చింతలపూడి : రంగా జయంతి నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు, కాపు సంఘం నేతలు

కొయ్యలగూడెం : అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. దిప్పకాయలపాడు గ్రామంలో రంగా జయంతి వేడుకలు రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దుగ్గిన శ్రీనివాస్, మేకల సత్య తేజ, సంకు కొండలతో కలసి గొడ్డటి కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. వంగవీటి రంగా ఒక సామాజిక వర్గానికి చెందిన నేతగా ఎదగలేదని కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన వ్యక్తి అన్నారు. వైఎస్సార్, రంగా ఆశయాలను కొనసాగిస్తామంటూ అభిమానులతో కలిసి ప్రతిజ్ఞ పాటించారు. ఈసందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామానుజపురం గ్రామంలో రంగా విగ్రహం వద్ద నాయకులు జయంతి వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించారు.

జంగారెడ్డిగూడెం : మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగ జయంతిని జంగారెడ్డిగూడెంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మీథియేటర్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రంగ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సింగంశెట్టి సత్తిరాజు, రావూరి కృష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, పార్టీ నాయకులు, రాధా రంగ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

చింతలపూడి : వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో వంగవీటి రంగా విగ్రహ నిర్మాణ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న రంగా విగ్రహానికి పలువురు కాపు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్‌లో అన్నదానం నిర్వహించారు.

కుక్కునూరు : వంగవీటి మోహనరంగా జయంతి మంగళవారం కుక్కునూరులో ఘనంగా నిర్వహించారు. మండల కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపుసంఘం పెద్దలు చందా గోపరాజు, నాయకులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి


బుట్టాయగూడెం : పి.అంకంపాలెంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు


లింగపాలెం : భోగోలులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బాలరాజు ప్రజలకు వివరించారు. అదేవిధంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. జీలుగుమిల్లి మండలం బర్రింకల పాడు గురుకుల పాఠశాలలో మంగళవారం జగనన్న అమ్మ ఒడి వారోత్సవాలు నిర్వహించారు. మండలంలోని 2817 మంది విద్యార్థుల తల్లులకు సుమారు రూ. 3కోట్ల 66 లక్షల 21 వేల చెక్‌ను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోర్సా పోచమ్మ, వైస్ ఎంపీపీలు సోమగాని శ్రీను, ఎంపీటీసీలు సున్నం సురేష్, మొడియం వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ ఉనమా రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు, బోదా శ్రీనివాసరెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రతి ఇంటికి సంక్షేమం

లింగపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధి అందుతోందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం భోగోలు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ తాడేపల్లి శాంతరావు, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే ఎలీజా ఇంటింటికీ పర్యటించారు. ప్రభుత్వ పథకాలను వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన రెడ్డి అధికారంలోకి వచ్చిననాటి నుంచి కుల, మత రాజకీయాలతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, ఏఎంసీ డైరెక్టర్ కె రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఇనుగంటి సతీష్, రావి కొండయ్య, బొంతు లింగారావు, నారిశెట్టి రామారావు, కె.ఆనంద్ అధికారులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలి


బుట్టాయగూడెం : ఎస్ఆర్ పాలెంలో అల్లూరికి నివాళులు అర్పిస్తున్న బాలరాజు


జంగారెడ్డిగూడెం : అల్లూరికి నివాళులు అర్పిస్తున్న అప్‌లాండ్ క్షత్రియ సేవాసమితి


చింతలపూడి : ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నివాళులర్పిస్తున్న మానవత సభ్యులు

బుట్టాయగూడెం : మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. నూతిరామన్నపాలెంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరి చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ మొడియం సీత, ఉపసర్పంచ్ విజయ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. కేఆర్‌పురం ఐటీడీఏలో అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించారు.

జంగారెడ్డిగూడెం : అప్‌లాండ్‌క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. స్థానిక అప్‌లాండ్ క్షత్రియ సేవా సమితి కార్యాలయంలో సేవా సమితి నాయకులు మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధనకు కృసిచేయాలని పిలుపునిచ్చారు. ఇక నుంచి అల్లూరి జయంతి రోజున విద్యలో రాణిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను, క్రీడాకారులను సన్మానించాలని తీర్మానించినట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. అనంతరం మున్సిపల్‌పార్కు, సౌభాగ్య థియేటర్‌సెంటర్, అశ్వారావుపేట రోడ్డులోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు ఆధ్వర్యంలో స్థానిక అశ్వరావుపేట రోడ్డులోని సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ జిల్లా సేవ కోఆర్డినేటర్ అట్లూరి సురేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చింతలపూడి : విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి మానవత మండల చైర్మన్ ఎ అప్పారావు, అధ్యక్షులు పి సోమశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవత డైరెక్టర్ డా ఎ సత్యన్నారాయణ, కార్యదర్శి అన్నవరపు రాజారావు, సభ్యులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఇకపై ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని కన్నాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి శివాజీ పేర్కొన్నారు. మంగళవారం కన్నాపురంలో అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ రామరాజుతో కలసి స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.